STUDY MATERIAL FOR CIVIL SERVICES /
TSPSC GROUP I /TSLPRS SUB-INSPECTOR /CONSTABLE

**Notes prepared by : Praturi Potayya Sarma**

# కల్యాణి చాళుక్యులు (క్రీ. శ.973 – క్రీ. శ. 1180 )

(వీరు తమని పశ్చిమ చాళుక్యులు అని చెప్పుకున్నారు .
వీరు బాదామి చాళుక్య వంశస్థుల మని చెప్పుకున్నారు )

**తైల I**

↓

**విక్రమాదిత్య IV**

↓

**తైల II (క్రీ. శ.973 – క్రీ. శ. 997 )**

ఇతను రాష్ట్ర కూటులను పడ దోసి స్వతంత్ర రాజ్యం ను స్థాపించాడు
ఇతని రాజధాని : మాన్యఖేట
ఇతని కాలం నుండి తెలంగాణ లో పశ్చిమ చాళుక్యుల ప్రభావం ఉంది

↓

**సత్యాశ్రయ (క్రీ. శ.997 – క్రీ. శ. 1008 )**

ఇతని మరో పేరు : "ఇర్వి బెడంగ సత్యాశ్రయ"
ఇతని పట్టపు రాణి పేరు : దేవ కబ్బె
దేవ కబ్బె కరీంనగర్ జిల్లాలో గల చొప్ప దండి లో నివసించి
అక్కడ దివ కేశ్వరాలయాన్ని నిర్మించింది

↓

**విక్రమాదిత్య (క్రీ. శ.1008 – క్రీ. శ. 1015 )**

↓

## జగదేక మల్ల జయ సింహ్ II (క్రీ. శ.1015 – క్రీ. శ. 1042 )

వీరి కాలం నాటి శాసనాలు తెలంగాణ లో అనేక శాసనాలు లభ్యమయ్యాయి

## త్రైలోక్య మల్ల సోమేశ్వర (క్రీ. శ.1042 – క్రీ. శ. 1068 )

1)ఇతను రాజధానిని మాన్య ఖేట (మాల్ఖెడ) నుండి కల్యాణి కి మార్చాడు

2)ఇతని సమయం లోనే కాకతీయులు కూడా వెలుగు లోకి వచ్చారు

3) సోమేశ్వరుడు, అనుమకొండ విషయ' ని ప్రోల రాజు I చేసిన సేవలను గుర్తించి 'కానుకగా ఇచ్చాడు

## విక్రమాదిత్య VI (క్రీ. శ.1076 – క్రీ. శ. 1126 )

1)ఇతని కాలం లో పొట్లకేరె (హైదరాబాద్ దగ్గర గల పటాన్ చెరువు ) , కొల్లి పాకె (కుల పాక్ లేదా కొలను పాక ) లను సైనిక శిబిరాలుగా ఉపయోగించారు

2)హైదరాబాద్ నుండి శనిగరం వెళ్ళే రహదారి సైనిక దళాలకు ప్రధాన మార్గం గా ఉపయోగ పడింది

3)శనిగరం (వరంగల్ జిల్లా / కరీం నగర్ జిల్లా ) పశ్చిమ చాళుక్య సైన్యానికి సైనిక శిబిరంగా ఉపయోగ పడింది

4)ఇతని కాలం లోనే కరీం నగర్ జిల్లాలోని పొలాస్ ప్రాంతాన్ని పాలించిన పోలవాస నాయకులు రాజకీయ ప్రాధాన్యం పొందారు

5)పొలావాస నాయకుల వంశానికి చెందిన **మేడ రాజు I , జగ్గదేవుడు I,**

**మేడ రాజు II , మంత్ర కూట గుండరాజు**

అనే నలుగురు ముఖ్యమైన రాజులు ఈ ప్రాంతాన్ని 60 సంవత్సరాలు పాలించారు . వీరి పాలన లోనే పొలాస్ లోని పొలస్తేశ్వరాలయం , విక్రమాల జినాలయం నిర్మించి వాటికి విరాళాలను ఇచ్చారు

6)తెలంగాణ లో తైలా III , సోమేశ్వర IV పాలనా సమయం లో పశ్చిమ చాళుక్యుల ఆధిపత్యం అంతరించింది . ఈ సమయం లో దక్కను ప్రాంతం లో మూడు ప్రధాన రాజ్య వంశాలైన

**(i)కాకతీయ ( వరంగల్ ), (ii)యాదవులు లేదా సౌనులు (దేవగిరి ) ,**

**(iii) హొయసాలలు (ద్వార సముద్రం ) ప్రాధాన్యం సంతరించుకున్నాయి**